క్లుప్తంగా

ముగ్గుల పోటీలు



భువనగిరిటౌన్ : ముగ్గులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ భువనగిరిలో భాగంగా ఆదివారం భువనగిరి మున్సిపాలిటీ అధ్వర్యంలో భు త్వ జూనియర్ కళాశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముగ్గులు పరిశీలించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్‌చిస్తీ, వార్డు , కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

చౌటుప్పల్ : మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, బూర్గు కృష్ణారెడ్డి, గోశిక కరుణాకర్, వెంకటేష్, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, మల్లేశం, ఖయ్యూం, జయమ్మ, అండాలు,శారద, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

పట్టణ కేంద్రంలోని చందన స్కూల్‌లో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శారద, అండాలు, జయమ్మ పాల్గొన్నారు.

బ్రిలియంట్ స్కూల్ ఆధ్వర్యంలో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఆ సంక్రాంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పి. పూర్ణచందర్‌రాజు, ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి, సిబ్బంది యాదగిరి, శ్రీనువాస్, వైష్ణవి, రజిత, విజయ, మోహనాజ్, నాగమణి, గౌతమి, అశ్విని, భవాని, మౌనిక పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యం

మోత్కూరు : క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని దత్తప్పగూడెం లోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న కబడ్డీ, వాలీబాల్ గ్రామీణ క్రీడోత్సవా లను ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

చౌటుప్పల్ రూరల్: మండలంలోని జైకేసారం గ్రామంలో డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఆదివారం చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, నాయకులు పల్లె శివకుమార్, కిష్టయ్య, దొడ్డి లింగస్వామి, పాలమాకుల రాకేష్, వనం విజయ్‌కుమార్, మధు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఆలేరురూరల్ : యువత క్రీడల్లో రాణించాలని ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి మల్లేశం, జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ ఇక్బాల్, గణేష్, కాసుల నరేష్, మాదాని నవీన్, విప్లవ్, ప్రశాంత్, మౌర్య, పృథ్వీ, నాగరాజు, రాకేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ బహుజన సంఘం ఆధ్వర్యంలో..

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బహుజన సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడోత్సవాలను ఆదివారం నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

నూతన కమిటీ ఎన్నిక



శివకుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామన్నపేట : వీరశైవ లింగాయత్-లింగబలిజ సంఘం రామన్నపేట మండల కమిటీని ఆదివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జిలుగు అడివప్ప ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలిగా ఆళ్ల సంతోష్‌కుమార్, అవిరిశెట్టి భద్రప్ప అధ్యక్షుడిగా రాం శివకుమార్ ఉపాధ్యక్షులుగా మోకాళ్ల వీరప్ప, గోదుమల సంగప్ప ప్రధాన కార్యదర్శిగా ఏనూతల రమేష్, సహాయ కార్యదర్శిగా ఆళ్ల బాలకృష్ణ, పల్లం మనోజ్‌కుమార్, గోదుమల చంద్రప్ప, తెగిలితిప్ప భాస్కర్ కోశాధికారిగా బాకూరి మల్లికార్జున్, రాం కాశీశ్వర్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జ్యోతి చెన్నప్ప, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మోకాళ్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



భువనగిరి: వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

భువనగిరి : స్వామి వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెస్‌చిస్తీ, మార్కెట్ కమిటి చైర్మన్ రేఖ, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, జహంగీర్, తంగళ్లపల్లి రవికుమార్, కూర వెంకటేశం కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు నర్ల నర్సింగ్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, రత్నపురం బలరాం, పట్నం కపిల్,అశోక్, నీలం రమేష్,, కృష్ణచారి, శ్రీశైలం పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో కేసరి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద జయంతి వేడుకల ను నిర్వహించారు. కార్యక్రమంలో కేసరి యూత్ క్లబ్ అధ్యక్షులు బాల్‌నర్సయ్య, నర్సింగరావు, వెంకటేష్, ఆదర్శ్, మహేష్, రాము, అనిల్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో ఆదివారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. అదే విధంగా వివేకానంద హైస్కూల్‌లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బండ మధుకర్‌రెడ్డి, శివక్రిష్ణగౌడ్, వనం అంజయ్య, లింగస్వామి, నోముల శ్రీను, సంజీవ, భాస్కర్, గణేష్, ప్రవీన్, శివరంజని, మధు, సుధాకర్, మల్లేష్, నరేష్, రమేష్, మల్లికార్జునచారి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానందుడి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, యువజన సంఘం అధ్యక్షుడు గోశిక వినయ్‌కుమార్, బడుగు శ్రీరాములు, గోశిక స్వామి, గోశిక నర్సింహ, గోశిక బాలనర్సింహ, బడుగు కృష్ణ, గోశిక రవి, బత్తుల యశ్వంత్, గోలి శ్రీనివాస్, మల్లికార్జున్, అవిరేని రాజు, ఆవుల ఏసు, గుర్రం పాండురంగం, శ్రీశైలం పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, మున్సిపల్, మండల అధ్యక్షులు కడారి కల్పన, కైరంకొండ అశోక్, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, దీపిక, పాలకూర్ల జంగయ్య, బత్తుల జంగయ్య, మల్లేష్, గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశం, అయిలయ్య, కృష్ణ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని అంకిరెడ్డిగూడెంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కైరంకోండ అశోక్, నాయకులు రమనగోని శంకర్, దూడల బిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్య, పాలకూర్ల జంగయ్య, మల్లేష్, కల్పన పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని బీజేపీ, శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం వేర్వేరుగా నిర్వహించారు. శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మజ్జిగ నరేష్, ఇంద్రారెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలం కేంద్రంలో స్వామి వివేకానంద యువజన కేంద్రం ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివేకానంద యువజన కేంద్రం అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్, దోనూరి వీరారెడ్డి, దేవందర్, భాస్కర్ నర్సింహ, సుర్వి రాజు, లింగస్వామి, బాలకృష్ణ, కొన్‌రెడ్డి నర్సింహ, చంద్రారెడ్డి, కృష్ణ, తెలంగాణ భిక్షం, రమేష్, అంజయ్య, సురేష్, వెంకటేశం పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏబీవీపీ కార్యదర్శి మోజుదీపక్ చారి విజయ్, హరీష్, సన్నీ, సంజయ్, భరత్, సంగీత్, వరుణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మేడిపల్లి గ్రామంలో స్వామి వివేకనందుడి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పాల్గొని వివేకానంద విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వంగేటి విజయ్ భాస్కర్ రెడ్డి, నరేష్, బోయిని నర్సింహ, పైళ్ల లక్ష్మారెడ్డి, రమేష్, ఆంజనేయులు, మనోహర్ చారి, శ్రీశైలం, బాల్ రె డ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో అభినవ యూత్ అసోసియేషన్, వివేకానంద యువజన సంఘం, బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం వేర్వేరుగా స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో అభినవయూత్ ప్రతినిధులు జోగు రవీందర్, వేముల నరేష్, వల్లాల బాలరాజు, మహేశ్వరం ప్రసాద్, కొయ్యడ లింగస్వామి, బాలకృష్ణ, రుద్ర పాండురంగశాస్త్రి, వెంకటేశం, చేరాల చిన్న నర్సింహ, గునిగంటి మల్లేశ్, కార్తీక్, బ్రహ్మచారి, జానకిరాములు, శ్రీశైలం, రఘు, యాదగిరి, అంజయ్య, సత్యం ప్రభాకరచారి, కాశీ, వీరేశం చిక్క కృష్ణ, శ్రీకాంత్, డబ్బీకార్ సాహెశ్, నోముల గణేశ్, బిక్షపతి, రాజు, బాలరాజు, ప్రభాకర్, సిద్ధు,తండ రమేశ్, లక్ష్మణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో ..



చౌటుప్పల్‌లో..



బొమ్మలరామారం : వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం) : స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న యువకులు



రామన్నపేట : స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం : వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎమ్మెల్యే సామేల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : రక్తదానం ప్రాణదానంతో సమానంతో యువత రక్తదానం చేయడంలో ముందుడాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. లక్ష్మీ నర్సింహ రెడ్డి జన్మ దినం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో ఆ యనను సన్మానించారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలోకార్యక్రమంలో రిటైర్డ్ అదనపు కలెక్టర్ ఆర్.మహేందర్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమల, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, సమీర్, పోచం జగన్, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, సత్యానారాయణ, రామచంద్రు, సత్యనాథ్, పైళ్ల సోమిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

మోటకొండూర్: వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ఆటో, ఆగి ఉన్న మరో కారును ఢీకొనడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మోటకొండూర్ మండలం కాటేపల్లిలో ఆదివారం సాయంత్రం జరిగింది. మోత్కూర్ నుంచి హైదరాబాద్‌కు కారులో వెళ్తున్న రిటైర్డ్ ఎంఈఓ నారి మల్లేష్ కాటేపల్లి వద్ద హైదరాబాద్ నుంచి గుండాల పెద్దపడిశాలకు వస్తున్న ఆటోను ఢీకొట్టాడు. అనంతరం ఇంటి ముందు ఆగి ఉన్న మరో కారును కూడా ఢీకొట్టాడు. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నరేష్, జయ, పవన్, రేవతి దంపతులతో పాటు మరో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో ఒకరు 7 నెలల గర్భిణి. వారిని భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి ఐదుగురిని హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పాండు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మకూరు(ఎం) : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మిర్యాల దామోదర్, పూర్వ విద్యార్థులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, తడిసిన మల్లారెడ్డి, అశోక్‌రెడ్డి, కల్వల వెంకటేష్, ఎర్కల రవి, ఎర్కల అరుణ్‌కుమార్, ఉప్పలయ్య, కొట్టూరు నవీన్‌కుమార్, కొంపెల్లి వెంకన్న పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో విజ్ఞానవర్ధిని హైస్కూల్‌కు చెందిన 2004-05 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. వివిధ కారణాలతో మృతి చెందిన పాఠశాల కరస్పాండెంట్ అక్కెనపల్లి వాసుదేవరావుకు నివాళులర్పించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కొప్పుల యాదగిరిరెడ్డి, పోతరాజు శంకరయ్య, ప్రధానోపాధ్యాయుడు గోటూరి వెంకటసురేష్, ఉపాధ్యాయులు బేతోజు సత్యనారాయణ, ఉయ్యాల భిక్షం, కృష్ణ, బూరుగు వెంకటేష్, ముబషీర్, రఫీక్ విద్యార్థులు వనజ, హరిత, శ్వేత, రత్న, గౌతమి, లివేందర్, శశిధర్, ఫణిధర్, ప్రేమ్‌కుమార్, అశోక్, రేణుక, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మల్లేష్

మోటకొండూర్: కాంగ్రెస్ మండల అధ్యక్షుడి గా గంగపురం మల్లేష్‌ను నియమిస్తూ ఆదివా రం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

మోత్కూరు : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి చేసిన అనుచి వ్యాఖ్యలు ఉప సంహరించుకోవాలని ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల యాదగిరిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. సీఎంపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆకవరం లక్ష్మణాచారి, నాయకులు తెప్పల రాయప్ప, గుండు యాదగిరి, దేశపాక నగేష్, కొత్తోజు జ్ఞానేశ్వర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు డబ్బులు ఇచ్చామనడం అవాస్తవం

యాదగిరిగుట్ట: ఎమ్మెల్యేకు డబ్బులు ఇచ్చామని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఆరోపించడం అవాస్తవమని, యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి చెందిన నాయీ బ్రాహ్మణులు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ సీనియర్ నేత చేసిన ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రకటనలు చేయడం సరైంది కాదన్నారు. తమ సమస్యలను తెలియజేసుకునేందుకే స్థానిక ఎమ్మెల్యే, మంత్రులను కలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయాల కళ్యాణ కట్ట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచకొండ జానకిరామ్, రాచకొండ రమేష్, రాచకొండ నాగరాజు, రాచకొండ శ్రీనివాస్, సత్యనారాయణ, సుదర్శన్, వెంకటేష్, బి అనిల్, సాయి, బి.అరవింద్, సతీష్, పరమేష్ , రాజు, హరికుమార్, ప్రవీణ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

మోత్కూరు : మోత్కూరులోని బిక్కేరు వాగు సమీపంలో గల శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయంలో గణపతి పూజ, అభిషేకం, హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి పారునంది లక్ష్మణమూర్తి శర్మ, ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు మన్నె భీమయ్య, కార్యదర్శి కోమటి మత్స్యగిరి, ఉపాధ్యక్షులు మొలకల రమేష్, యూత్ విభాగం నాయకులు కోమటి జనార్దన్, మన్నె వెంకన్న, బండారి చిరంజీవి, సత్యనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల , మాజీ ఎమ్మెల్యే పైళ్ల, నాయకులు

యాదగిరిగుట్ట: భువనగిరిలో బీఆర్ఎస్ తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న స్థానిక నాయకులను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, అవుల సాయి, బీరయ్య, కవిడే మహేందర్, సతీష్‌రాజ్, పాండవుల భాస్కర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరులో పలువురు బీఆర్‌ఎస్ నాయకులను ఆదివారం అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంభం యాకూబ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, నాయకులు కె.ప్రభాకర్‌రెడ్డి, కొండా సోంమల్లు, గజ్జి మల్లేష్, విష్ణుమూర్తి, దర్శనాల అంజయ్య, మేకల జగన్, విద్యాసాగర్, జిట్ట సాయి, బందెల శ్రీను, పబ్బు ప్రవీణ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో పలువురు బీఆర్‌ఎస్ నాయకులను ఆదివారం అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు తొర్పునూరి నర్సింహ, బీఆర్‌ఎస్‌వీ మునుగోడు అధ్యక్షుడు ఒంటెద్దు లింగస్వామి, మున్సిపాలిటీ అధ్యక్షుడు మలిగె బాలకృష్ణ, అచ్చిని మధు, సోయల్ ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భూదాన్‌పోచంపల్లిలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులను ఆదివారం అరెస్టు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి చిలివేరు బాలనర్సింహ, నాయకులు చింతకింది కిరణ్, పిలివేరు శేఖర్, గుండు ప్రవీన్, కొయ్యడ కిరణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు (ఎం) మండలంలో అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, నాయకులు కోరె భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి, సోలిపురం అరుణ, మల్లెల పర్వతాలు, నాతి రాజు, సుంచు నాగరాజు, గర్దాసు లింగయ్య పాల్గొన్నారు.

రాజాపేట : రాజాపేటలో అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ మదర్ డెయిరీ డైరెక్టర్ సీహెచ్ వెంకట్‌రాం రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ, మాజీ సర్పంచ్‌లు గుంటి మధుసూదన్‌రెడ్డి, నాగిర్తి గోపాల్‌రెడ్డి, సిందిల భాస్కర్ గౌడ్, జశ్వంత్, కాకళ్ల ఉపేందర్, గుర్రం నర్సింహులు, బెడిదె వీరేషం, బిల్లకుదురు రాజు, గొల్లెన రవి పాల్గొన్నారు.

బీబీనగర్: భువనగిరిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడికి నిరసనగా ఆదివారం జిల్లా కేంద్రంలో తలపెట్టిన ధర్నాకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కాగా భువనగిరిలో అరెస్టు చేసిన కర్నె ప్రభాకర్‌తో పాటు ఇతర నాయకులను బీబీనగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకురావడంతో పలువురు నాయకులు బీబీనగర్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బొక్క జైపాల్‌రెడ్డి, గాదె కవిత నరేందర్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, నాయకులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులను ఆదివారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కార్యక్రమంలో నాయకులు పోరెడ్డి శ్రీనివాస్, జంపాల దశరథ, కందుల శంకర్, మాజీ సర్పంచ్ ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి, పత్తి వెంకటేష్, రాములు, అంజన్‌కుమార్, ఈశ్వర్, నర్సింహులు, బాలరాజు, గోరమియా, ఆలేటి అజయ్ పాల్గొన్నారు.

వలిగొండ : వలిగొండలో అరెస్టయినవారిలో నదింపెల్లి నరేష్, మహేష్, ఎండీ సాదిక్, సత్తిరెడ్డి, ప్రకాష్, కన్నెబోయిన నవీన్, ప్రవీణ్ ఉన్నారు.

అడ్డగూడూరు : అడ్డగూడూరు మండలంలో అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్‌వి తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెలి రవి, నాయకులు దాసరి బాలరాజు, బాలెంల అయోధ్య, గూడెపు పరమేష్, రామకృష్ణ, వరిగడ్డి లోకేష్, బాలెంల రాజు, బాబురావు, మత్స్యగిరి పాల్గొన్నారు.



మోత్కూరు : అరెస్టయిన బీఆర్‌ఎస్ నాయకులు



ధర్నా చేస్తున్న మాజీ జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్లురెడ్డి



మహిళా విభాగం నాయకులను అదుపులోకి తీసుకుంటున్న మహిళా పోలీసులు

మోటకొండూర్: మోట కొండూరు మండలంలో అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు భూమండ్ల సుధీర్, జివిలికపల్లి వెంకటేష్, దడిగె మధు, గంధమల్ల మధు, బొట్ల మహేష్, ప్రశాంత్, నరసింహ, నరేష్ తదితరులు ఉన్నారు.

దాడి చేయడం హేయమైన చర్య

సంస్థాన్ నారాయణపురం: భువనగిరలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షపతి, పాండురంగ, చిలువేరు బిక్షం, తెలంగాణ బిక్షం, బోడ రాజు గిరి సోమనబోయిన చందు, రాసాల వెంకటేష్, శంకర్ తదితరులున్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామంలో భీమనపల్లి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కొత్త శ్యామ్‌సుందర్‌రెడ్డి సౌజన్యంతో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అదేవిధంగా కొత్త పర్వతరెడ్డి సహకారంతో వృద్ధులకు స్వెట్టర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనిరెడ్డి జగన్‌రెడ్డి, వెంకటేశం, మల్లేశం, పాండు, సిలివేరు శేఖర్, కైలాసం, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఆత్మకూరు(ఎం): చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం త్రిఫ్టుఫండ్, చేనేత బీమా, నేతన్న భరోసా పథకాలను ప్రవేశపెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని పల్లెర్లలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ఏలూరి సుదర్శన్ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తండ నరసింహ, చేనేత కార్మికులు సాయిని అశోక్, ఏలే నిర్మల, గుర్రం వాసుదేవ్, ఏలూరి చంద్రకళ, గర్రం మల్లేష్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు సైనిక గ్రూప్ సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పంపిణీ చేవారు. కార్యక్రమంలో సైనిక గ్రూప్ జిల్లా ఇన్‌చార్జ్ ప్రసాద్ ముదిరాజ్ , చౌహాన్ కృష్ణ, లోకేష్ పలువురు నాయులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాంకుంట్ల బస్వయ్య, పెద్దల శ్రీను, కుమార్, కుక్క కుమార్, భాస్కర్,లింగస్వామి, వెంకటేశం, శ్రీను పాల్గొన్నారు.